# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.21-09-2023 గురువారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 19-09-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/88- ది.21-08-2023 సోమవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/89- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్–I పరిధి లోని 44వ డివిజన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొండ ప్రాంతం నందు కొండ చరియలు పడకుండా ఐరన్ నెట్ నిర్మించవలసిందిగా 44వ డివిజన్ కార్పొరేటర్ గారి అభ్యర్ధన మేరకు కౌన్సిల్ నందు తీర్మానము నెం.CR.No.MC/2022-2023/549, Dt.31.01.2023 నందు ఆమోదించి 10 సార్లు టెండర్ పిలవడమైనది. టెండర్ నందు ఎవ్వరూ క్వాలిఫై అవ్వటం లేదు.

కావున అధికారుల ఆదేశాల ప్రకారము సదరు పని ఉత్తరం వైపు, దక్షిణం వైపు విడివిడిగా SSR 22-23 రేట్ల ప్రకారము ఈ క్రింది విధముగా **తెలియజేయడమైనది.**

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | 44వ డివిజన్‌లోని టన్నెల్ దక్షిణం వైపున ఉన్న కొండపై నుండి ల్యాండ్ స్లైడింగ్, చెట్లు మరియు రాళ్ల నుండి రక్షణ కోసం కొండ ప్రాంతంలో ఐరన్ నెట్‌ను నిర్మించుటకు గురించి. | 43,43,500/- |

పై అంచనా మంజూరు చేసిన మొత్తమును కౌన్సిల్ CR.No.MC/2023-2024/83, Dt.31.07.2023 నందు రద్దు చేయటమైనది.

కావున పైన తెలిపిన అంచనా రూ.43.43 లక్షల మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.

(Rc.E6-115393/2023)

3/90- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్–I పరిధి లోని 45వ డివిజన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొండ ప్రాంతం నందు కొండ చరియలు పడకుండా ఐరన్ నెట్ నిర్మించవలసిందిగా 45వ డివిజన్ కార్పొరేటర్ గారి అభ్యర్ధన మేరకు కౌన్సిల్ నందు తీర్మానము నెం.CR.No.MC/2022-2023/549, Dt.31.01.2023 నందు ఆమోదించి 10 సార్లు టెండర్ పిలవడమైనది. టెండర్ నందు ఎవ్వరూ క్వాలిఫై అవ్వటం లేదు.

కావున అధికారుల ఆదేశాల ప్రకారము సదరు పని ఉత్తరం వైపు, దక్షిణం వైపు విడివిడిగా SSR 22-23 రేట్ల ప్రకారము ఈ క్రింది విధముగా **తెలియజేయడమైనది.**

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | 45వ డివిజన్‌లోని టన్నెల్ ఉత్తరం వైపున ఉన్న కొండపై నుండి ల్యాండ్ స్లైడింగ్, చెట్లు మరియు రాళ్ల నుండి రక్షణ కోసం కొండ ప్రాంతంలో ఐరన్ నెట్‌ను నిర్మించుటకు గురించి. | 43,43,500/- |

పై అంచనా మంజూరు చేసిన మొత్తమును కౌన్సిల్ CR.No.MC/2023-2024/83, Dt.31.07.2023 నందు రద్దు చేయటమైనది.

కావున పైన తెలిపిన అంచనా రూ.43.43 లక్షల మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘము ముందుంచటమైనది.

(Rc.E6-115394/2023)

4/91- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 42వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారు మరియు గౌరవ 42వ డివిజన్ కార్పొరేటర్ ఆదేశాల మేరకు లలిత నగర్ మెయిన్ రోడ్ నందు బి.టి. రోడ్ నిర్మించవలసిందిగా కోరియున్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అంచనాలు తయారు చేయగా రూ.50,00,000/- వచ్చియున్నది.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.50,00,000/- వచియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 42 డివిజన్ లో లలిత నగర్ మెయిన్ రోడ్ నందు బి టి రోడ్ నిర్మించుట గురించి.<br>రోడ్డు పొడవు: 350.00mt | 50.00 |
| | మొత్తము | 50.00 |

అంచనా విలువ రూ.50,00,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-116599/2023)

5/92- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో SHG నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషన్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుటకు మరియు వారి ఆర్ధిక స్థితి గతులను అభివృద్ధి పరచుటకు విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానంద రెడ్డి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు 2005 నుండి శిక్షణా కేంద్రము నిర్వహించబడుచున్నది.

బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ నందు నిర్వహించుచున్న శిక్షణా కేంద్రమునకు ఇన్స్ట్రక్టర్ గా శ్రీ కోలా సత్యనారాయణ రూ.13000/- లు గౌరవ వేతనము తో పనిచేయుచున్నారు. వీరి సేవలను స్థాయి సంఘము తీర్మానము నెం.SC/2023-2024/11, ది.29-04-2023 ప్రకారం ది.02-05-2022 నుండి 31-03-2023 వరకు 11 నెలల కాలం పాటు పొడిగించియున్నారు. ఈ కాల పరిమితి ది.31-03-2023 తో ముగిసినది.

శ్రీ కోలా సత్యనారాయణ ఇన్స్ట్రక్టర్ ది. 05-08-2023 న తన అర్జీ ద్వారా విజయవాడ చుట్టుగుంట కాంప్లెక్స్ నందు SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కలిపించుటకు రెడీమేడ్ ఫ్యాషన్ డిజైన్ నందు శిక్షణ ఇచ్చుచున్నానని తనను ఇన్స్ట్రక్టర్ గా ది.02-04-2023 నుండి ది. 29-02-2024 వరకు కొనసాగించ వలసినదిగా కోరినారు.

కావున శ్రీ కె.సత్యనారాయణ గారి సేవలను ఒక రోజు అనగా ది.01-04-2023 న నిలుపుదల చేసి మరొక 11 నెలలు కాలము పాటు అనగా ది. 02-04-2023 నుండి ది.29-02-2024 వరకు వీరి కాలపరిమితి పొడిగించుటకు మరియు వారిని కాంట్రాక్టు పద్దతిపై జీతం రూ.13,000/-లు చెల్లించుటకు స్థాయి సంఘము వారి ఆమోదం కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.యు4-16388/2004)

6/93- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.83 M.A&UD, తేది.15-3-1997 మరియు G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వము వారి పైన చూపబడిన ఉత్తర్వులు ప్రకారము సర్వీసులో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించవచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములను సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

IN-SERVICEMAN (Working in Combatant Member of Indian Air Force)
PROPERTY TAX EXEMPTION AS ON 01-04-2023

| SL. No. | FILE No. | NAME (Sarvasri) | ASSESSMENT No. | WARD No. | Present Half Year Tax |
|---|---|---|---|---|---|
| 1 | A5-108317/2023 | Sri Pogiri Narasimha Rao | 1073246531 | 52 | 636/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) మరియు ప్రస్తుతము అమలులో ఉన్న G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ఆస్తిపన్ను 01-10-2023 నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc. A5-108317/2023)

7/94- విజయవాడ నగరపాలక సంస్థ నందు వెహికల్ డిపో నైట్ షెల్టర్ ను నిర్వహించుచున్న రూట్స్ హెల్త్ ఫౌండేషను వారు ది:31-8-2023న తమ కాల పరిమితి ముగియుచున్నందున తిరిగి వారి కాలమును ఐదు సంవత్సరముల పాటు పొడిగించవలసినదని అర్జీ ద్వారా తెలియజేసినారు.

విజయవాడ నగర పాలక సంస్థ నందు 4 పట్టణ నిరాశ్రయుల వసతి గృహములు నిర్వహించ బడుచున్నవి. ప్రస్తుతం వెహికల్ డిపో రైల్వే స్టేషన్ దగ్గర గల నైట్ షెల్టర్ ను రూట్స్ హెల్త్ ఫౌండేషను వారిచే నిర్వహించబడుచున్నది. వారి కాల పరిమితి 5 సంllలు ది: 31-8-2023తో ముగియనున్నది. వారికి G.O.Ms.No:511 MA&UD(UBSS) Department, Dt:28-12-2013 ప్రకారము DAY NULM ద్వారా O&M charges చెల్లించబడుచున్నవి. సదరు DAY NULM MEPMA వారి కాలపరిమితి ది: 31-8-2023తో ముగియును.

రూట్స్ హెల్త్ ఫౌండేషన్ వారు వెహికల్ డిపో నైట్ షెల్టర్ వారిచే ది: 01-09-2018 నుండి అనగా 5 సంవత్సరముల నుండి నిర్వహించబడుచున్నది. ప్రతి నెల సగటు 85 మంది నిరాశ్రయులు ఆశ్రయము పొందుచున్నారని ప్రతి నెల NGO ఆధ్వర్యంలో రాత్రి సమయములో డ్రైవ్ చేసి నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయముతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించి, మంచి

ఆహారము మరియు హెల్త్ చెక్ అప్ లు చేసి మందులు అందించడం, TV సౌకర్యం, లైఫ్ సిల్క్స్ కొరకు ఆరోగ్యపరమైన కార్యక్రమాలు చేసియున్నారు.

కావున పైన తెలియజేసిన ప్రకారము ది: 1-9-2023 నుండి ది:31-8-2024 వరకు ఒక సంవత్సర కాలము పొడిగించుటకు మరియు GO.Ms.No.347, Dt.29-10-2018 MA&UD (UBS) Department ప్రకారం VMC జనరల్ ఫండ్స్ నుండి O&M charges నెలకు రూ.1,00,000/- లు చెల్లించు విషయమై తగు నిర్ణయం కొరకు స్టాండింగ్ కమిటి వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(Rc.U4-138078/2019)

8/95- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో ఉన్న 47వ డివిజన్ నందు గల ఏనుగుల లక్ష్మణరావువారి వీధి పల్లంలో ఉన్నందున వర్షాకాలంలో రోడ్డు మీదకు వర్షపు నీరు చేరి ప్రజలు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున ఏనుగుల లక్ష్మణరావు వారి వీధికి సి.సి రోడ్డు మరియు రోడ్డుకు ఇరుప్రక్కల మార్జిన్ లో పేవర్ బ్లాక్స్ వేయుటకు స్థానిక కార్పోరేటర్ గారు కోరియున్నారు.

కావున కార్పోరేటర్ గారు కోరిన ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2023-24 రేట్ల ప్రకారము రూ.37.22 లక్షలు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 47వ డివిజన్ నందు గల ఏనుగుల లక్ష్మణరావువారి వీధికి సి.సి రోడ్డు మరియు రోడ్డుకు ఇరుప్రక్కల మార్జిన్ లో పేవర్ బ్లాక్స్ వేయుటకు. | 37.22 |
| | మొత్తము | 37.22 |

సదరు ఖర్చును అనగా రూ.37.22 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.

(Rc.E6-104604/2023)

9/96- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 44వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు 44వ డివిజన్ నందు మువ్వల వారి స్ట్రీట్ నందు సిమెంట్ రోడ్ నిర్మించవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.22,54,000/-లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 44వ డివిజన్ నందు మువ్వల వారి స్ట్రీట్ నందు సిమెంట్ రోడ్ నిర్మించుటకు గురించి.<br>సిమెంట్ రోడ్ పొడవు : 250.00mt<br>వెడల్పు : 5.00mt | 22.54 |
| | మొత్తము | 22.54 |

అంచనా విలువ రూ.22,54,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-116578/2023)

10/97- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 44వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు 44వ డివిజన్ నందు గంజి యలమందయ్య స్ట్రీట్ నందు సిమెంట్ రోడ్ నిర్మించవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.21,49,000/-లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 44వ డివిజన్ నందు గంజి యలమందయ్య స్ట్రీట్ నందు సిమెంట్ రోడ్ నిర్మించుటకు గురించి.<br>సిమెంట్ రోడ్ పొడవు : 250.00mt<br>వెడల్పు : 5.00mt | 21.49 |
| | మొత్తము | 21.49 |

అంచనా విలువ రూ.21,49,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-116577/2023)

11/98- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో ఉన్న 53వ డివిజన్ నందు గల సింగరాజు వారి వీధి పల్లంలో ఉన్నందున వర్షా కాలంలో రోడ్డు మీదకు వర్షపు నీరు చేరి ప్రజలు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున సింగరాజు వారి వీధికి సుబ్బరామయ్య స్ట్రీట్ నుంచి గులాం మొహిద్దిన్ స్ట్రీట్ వరకు సి.సి రోడ్డు వేయుటకు స్థానిక కార్పొరేటర్ గారు కోరియున్నారు.

కావున కార్పొరేటర్ గారు కోరిన ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2023-24 రేట్ల ప్రకారము రూ.31.17లక్షలు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 53వ డివిజన్ నందు గల సింగరాజు వారి వీధికి సి.సి రోడ్డు వేయుటకు. | 31.17 |
| | మొత్తము | 31.17 |

సదరు ఖర్చును అనగా రూ.31.17లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.

(Rc.E6-116706/2023)

12/99- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్దతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.07.06.2023, Dt.19.07.2023 మరియు Dt.09.08.2023 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.05.2023 నుండి 31-07-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్దతిలో ఆమోదము పొందిన 57 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.05.2023 నుండి 31-07-2023 వరకు నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 57 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.EE3- 122816/2022)

13/100- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 ఇంజనీరింగ్ సెక్షన్ పరిధిలోని వివిధ వార్డులలో రోడ్డు వెడల్పు చేసినప్పుడు తొలగించిన ఇండ్లు, హైటెన్షన్ వైర్లు క్రింద వున్నవి, ఫ్లై-ఓవర్ కట్టినప్పుడు, కాలువ గట్లమీద తొలగించిన ఇంటి అసెస్మెంట్లు, డబుల్ అసెస్మెంట్లు అనగా ఖాళీ స్థలము పన్ను రద్దు పరచకుండా ఇంటి పన్ను విధించుట, ఇంటి పన్ను రద్దుపరచకుండా ఖాళీ స్థలము పన్ను విధించుట మరియు అసెస్మెంట్ నెంబర్ వుండగా అదే ఇంటికి వేరే అసెస్మెంట్ నెంబరు విధించుట, మరియు "0" ప్లింత్ ఏరియా అసెస్మెంట్లు, నగరపాలక సంస్థ పన్నుల డేటా బేస్ నందు చాలా కాలము నుండి వసూలు కాకుండా ఉన్నవి. ప్రస్తుతం G.O.Ms.No.198, dt.24-11-2020 ప్రకారం రెంటల్ వాల్యూ సిస్టం నుండి క్యాపిటల్ వాల్యూ సిస్టంకు మార్పు చేయుటకు గాను ఆఫీసు రికార్డుల నందు డేటా వెరిఫికేషన్ చేసుకొనవలసినదిగా CDMA వారు సూచించినందున, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారం కమిషనర్ గారు, తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దు పరచవచ్చును. కావున వసూలుకు సాధ్యము కాని తొలగించబడిన ఇండ్ల తాలూకా అసెస్మెంట్లు యొక్క వాటర్ టాప్, వాటర్ మీటర్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్లు ఈ దిగువ చూపిన విధముగా కలవు.

| *Particulars* | *No. of Connections* | *AMOUNT* |
|---|---|---|
| Water Tap | 109 | 18,65,766 |
| Water Meter | 130 | 5,37,190 |
| UGD Connections | 10 | 66,864 |
| **TOTAL** | 249 | 24,69,820 |

కావున వసూలుకు సాధ్యము కాని వాటర్ టాప్ కనెక్షన్–109 రూ.18,65,766/-, వాటర్ మీటర్ టాప్ కనెక్షన్-130 రూ.5,37,190/-, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్–10 రూ.66,864, మొత్తం 249 అసెస్మెంట్లు యొక్క డిమాండ్ రూ.24,69,820/- రద్దుపరచవచ్చును. సదరు డిమాండ్ రూ.24,69,820 రద్దు పరచుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి నిర్ణయము కొరకు ఉంచటమైనది.

(Rc.EE3/116462/2023)

14/101- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్దతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశములను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.04.2023 నుండి 31-07-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్దతిలో ఆమోదము పొందిన 81 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.04.2023 నుండి 31-07-2023 వరకు నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 81 పనులు రూ.324.00 లక్షలు వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి. EE3-105850/2023)

15/102- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 58వ డివిజన్ నందు వున్న అజిత్ సింగ్ నగర్ అంగన్వాడీ కేంద్రం ప్రక్కన గల VMC పార్కును అభివృద్ధి చేయుటకు గౌరవ డిప్యూటీ మేయర్ శ్రీమతి శైలజ రెడ్డి గారు కోరియున్నారు.

కావున, పైన పేర్కొనబడిన ఆదేశాల ప్రకారం పార్కు అభివృద్ధి చేయుటకు ఈ క్రింది విధముగా రూ.45.81 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development of VMC park beside Anganwadi Kendram at Ajithsingh Nagar, Division No.58 in Circle-II area. | 45.81 |

పైన పేర్కొనబడిన అంచనా విలువ రూ.45.81 లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.

(Rc.E3-PD-III (Parks)-113933/2023)

16/103- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్దతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు మరియు U.O. Note Rc.E.O.A.No.22/2018, Dt.09.08.2023 ద్వారా నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2

ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన తేది.17.08.2023 నుండి 31-08-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 12 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది తేది.17.08.2023 నుండి 31-08-2023 వరకు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 12 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.E11-116827/2023)

17/104- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం–30వ డివిజన్ జి.వి.ఆర్ నగర్ దావు బుచ్చయ్య కాలనీ ఏరియా నందు సీవరేజ్ పైపు లైనులు, నీటి సరఫరా పైపులైనులను త్రవ్వుట వలన రోడ్లు పాడై కాలనీ వాసులు రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులకు గురి అగుచున్నందున గౌరవ సెంట్రల్ యం.యల్.ఏ గారు, 30వ డివిజన్ కార్పోరేటర్ గారు మరియు కమీషనర్ గారు డివిజన్ నందు పర్యటించి, అచ్చట గల ఇబ్బందుల దృష్ట్యా రోడ్లను అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా చేసిన ఆదేశముల మేరకు ఈ క్రింది పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.40.63 లక్షలకు అంచనా వేయడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing BT Surface with Hot Mix Process to GVR nagar Road No.9,10,11 & 19 in 30th division. | 40.63 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.E11-112207/2023)

18/105- సత్యనారాయణపురంలో గల సర్కిల్-2 కార్యాలయంలో జోనల్ కమీషనర్ గారి సిబ్బంది, అసిస్టెంట్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్-2, నూతనంగా వచ్చిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ – 2 మరియు వారి సిబ్బంది విధి నిర్వహణకు సర్కిల్-2 కార్యాలయంలో దక్షిణ బ్లాకుపై రెండవ అంతస్తు నిర్మించవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం రెండవ అంతస్తులో ఆఫీసు హాల్ నిర్మించడం కొరకు రూ.41.15 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Construction of Office Hall on Second Floor of Circle-2 Office south block in Satyanarayanapuram. | 41.15 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-116802/2023)

19/106- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 63వ డివిజన్ నందు, ఉడా కాలనీ లోని EWS 0, 3వ రోడ్డు మరియు క్రాస్ రోడ్లు బాగా పాడై వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజల ఫిర్యాదుపై డివిజన్ కార్పొరేటర్ కౌన్సిల్ నందు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు పెట్టిన ప్రతిపాదనను కౌన్సిల్ వారు తీర్మానం నెం:CR.No.MC/2023-24/193, Dated:31.07.2023 నందు ఆమోదించియున్నారు. విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసకొనవలసినదిగా కోరియున్నారు. ఈ ప్రాంతంలో తారు రోడ్లు సుమారు 20 సంవత్సరముల క్రితం వేయబడినవి, ఈ మధ్య కురిసిన వర్షముల వలన మరియు పెరిగిన వాహనముల రద్దీ దృష్ట్యా చాలా చోట్ల గుంతలు పడి పాడై ఉన్నవి.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.34.90 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing CC Roads to EWS Zero line & 3rd Line and Internal Cross roads in EWS At UDA Colony 63rd Division. | 34.90 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-116801/2023)

20/107- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 40వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు డివిజన్ నందు మానవ మందిర్ రోడ్డు నందు బి.టి రోడ్ నిర్మించవలసిందిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.44,80,000/-లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 40వ డివిజన్ నందు మానవ మందిర్ రోడ్డు నందు బి.టి. రోడ్ మరియు పెవర్ బ్లాక్స్ నిర్మించుటకు గురించి.<br>బి.టి. రోడ్ పొడవు : 390.00mt<br>వెడల్పు : 5.00mt | 44.80 |
| | మొత్తము | 44.80 |

అంచనా విలువ రూ.44,80,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-116860/2023)

21/108- మధురానగర్ రైవస్ కెనాల్ బండ్ ప్రక్కన విజయవాడ నగరపాలక సంస్థచే నిర్మించబడిన కర్మల భవనమును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.08-08-2023న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.23-08-2023న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన ముగ్గురు టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | జి.వి.సాయిరాణి | 6,86,090/- | 6,99,000/- | 7,05,000/- | 1,71,525/- |
| 2 | బి.శ్రీనివాసరావు | 6,86,090/- | 6,94,000/- | 7,03,000/- | 1,71,525/- |
| 3 | వి.తారకేశ్వరరావు | 6,86,090/- | 6,90,000/- | 6,90,000/- | 1,71,525/- |

శ్రీమతి జి.వి.సాయిరాణి, టెండరుదారురాలు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తముగా రూ.7,05,000/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.18,910/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు. శ్రీమతి జి.వి.సాయిరాణి పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున మధురానగర్ నందలి రైవస్ కెనాల్ బండ్ ప్రక్కన గల కర్మల భవనమును సంవత్సరమునకు రూ.7,05,000/-లు మరియు అమలులో వున్న GST 18% రూ.1,26,900/-లతో కలిపి రూ.8,31,900/-లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-111985/2022 – E.No.15433)

22/109- విజయవాడ నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసు రోడ్ సైడ్ మార్జిన్స్ నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ది.02-06-2022న టెండరు-కం-బహిరంగ వేలము నందు శ్రీ కుప్పిలి దుర్గారావు హెచ్చు మొత్తముగా రూ.2,03,140/-లు ఆఫర్ చేసినందున వారికి సంవత్సర కాలమునకు లీజుకు కేటాయించుచూ ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2021-2022/6/47, ది.19-07-2022 ను చదవడమైనది.

శ్రీ కె.దుర్గారావు, లీజుదారుడు లీజు నిబంధనల ప్రకారము, కాషన్ డిపాజిట్ గా రూ.50,784/-లు చెల్లించిన తదుపరి సదరు పార్కింగ్ ప్రదేశమును ది.08-09-2022న స్వాధీనపరచబడినది. కావున, ది.08-09-2022 నుండి 07-09-2023 వరకు లీజు కాలపరిమితి నిర్ణయించడమైనది.

క్షేత్ర స్థాయి నివేదిక ద్వారా లీజుదారుడు పార్కింగ్ ప్రదేశమును స్వాధీనపరచుకొనిన ఏడు రోజుల తదుపరి విజయవాడ నగరపాలక సంస్థ వారి ద్వారా సి.సి.రోడ్ నిర్మాణము చేపట్టినందున, ఆ తదుపరి లీజుదారుడు ప్రమాదానికి గురి అయినందున పార్కింగ్ ఫీజు వసూలు చేయలేదని తెలియజేయుచూ పార్కింగ్ ఫీజు ఇప్పటి నుండి వసూలు చేసుకొనుటకు అనుమతి కోరియున్నారు.

కావున, లీజు మొత్తము రూ.2,03,140/-లు వాయిదాల పద్ధతిలో చెల్లించు పద్ధతిపై ది.08-09-2022 నుండి 07-09-2023 వరకు లీజు కాలము కేటాయించగా లీజుదారుడు కాషన్ డిపాజిట్ రూ.50,784/-లు చెల్లించి, పార్కింగ్ ఫీజు వసూలు చేయనందున, సంవత్సర కాలమునకు లీజు కాలపరిమితి సవరించి పార్కింగ్ ఫీజు వసూలు చేసుకొను విషయముపై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-109856/2021 – E.No.8677)

23/110- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ లోని మొదటి అంతస్థు నందు 1,200 చ.అడుగులు, రెండవ అంతస్థు నందు 5,600 చ.అడుగులు మరియు మూడవ అంతస్థు నందు 13,348 చ.అడుగులు వెరశి 20,184 చ.అడుగుల విస్తీర్ణమును M/s.VBM College Committee వారికి నెలసరి అద్దె రూ.3,93,588/-లు + GST @ 18% రూ.70,846/-లు వెరశి రూ.4,64,434/-లు చెల్లించు పద్ధతిపై ది.01-11-2020 నుండి 31-10-2023 వరకు లీజు కాలపరిమితి పొడిగించుటకు ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/21/69, ది.06-09-2021ను చదవడమైనది.

M/s.VBM College Committee వారికి ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ లోని మొదటి అంతస్థు నందు 1,200 చ.అడుగులు, రెండవ అంతస్థు నందు 5,600 చ.అడుగులు మరియు మూడవ అంతస్థు నందు 13,348 చ.అడుగులు వెరశి 20,184 చ.అడుగుల విస్తీర్ణమును ది.01-11-2011 నుండి 31-10-2014 వరకు నెలసరి అద్దె రూ.1,30,288/-లు మరియు అమలులో ఉన్న సర్వీస్ టాక్స్ కలిపి చెల్లించు పద్ధతిపై లీజుకు కేటాయించినారు. తదుపరి, ప్రతి మూడు సంవత్సరములకు వారు చెల్లించు అద్దెపై 33 1/3% చొప్పున పెంచి లీజు కాలపరిమితి పొడిగించడమైనది. ప్రస్తుత లీజు కాలపరిమితి ది.31-10-2023తో ముగియుచున్నది. M/s.VBM College Committee వారు చెల్లించవలసిన నెలసరి అద్దెలను సకాలములో చెల్లించుచున్నారు. బకాయిలు ఏమియూ పెండింగులో లేవు. లీజు కాలపరిమితి ది.01-11-2023 నుండి 31-10-2026 వరకు పొడిగించవలసినదిగా లీజుదారులు కోరియున్నందున, ప్రస్తుతము అమలు చేయుచున్న రెన్యువల్ విధానమును అనుసరించి అద్దె లెక్కించి ఇచ్చిన క్షేత్ర స్థాయి రిపోర్టును ఈ క్రింది విధముగా చూపడమైనది.

| Sl. No. | Existing Rent Rs. | 33 1/3% enhanced Rent Rs. | Prevailing Rental Value Rs. |
|---|---|---|---|
| 1 | 3,93,588/- | 5,24,771/- (3,93,588 + 1,31,183) | 5,04,600/- (20,184 Sft. X Rs.25/- ) |

సమీపములో ఉన్న ఆస్తుల అద్దె విలువ కన్నా మునుపటి అద్దెపై 33 1/3% పెంచగా వచ్చిన అద్దె విలువ రూ.5,24,771/- ఎక్కువగా ఉన్నందున M/s.VBM College Committee వారికి ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ లోని మొదటి అంతస్థు నందు 1,200 చ.అడుగులు, రెండవ అంతస్థు నందు 5,600 చ.అడుగులు మరియు మూడవ అంతస్థు నందు 13,348 చ.అడుగులు వెరశి 20,184 చ.అడుగుల విస్తీర్ణమును ది.01-11-2023 నుండి 31-10-2026 వరకు నెలసరి అద్దె రూ.5,24,771/-లు మరియు 18% GST రూ.94,459/- వెరశి రూ.6,19,230/-లు చెల్లించు పద్ధతిపై లీజు పొడిగించు నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-25410/2002 – E.No.357751)

24/111- ది వైస్-ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ (FAC) APCO వారు రాష్ట్రం అంతటా మరియు దేశంలోని ఇతర ప్రాంతాలలో వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీల వారి ఉత్పత్తులను ఆప్కో షోరూమ్‌ల ద్వారా లాభ నష్టాలు లేని ప్రాతిపదికపై విక్రయాలు చేయుచున్నందున, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సాయిబాబా టెంపుల్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.14 మరియు బ్రహ్మానంద రెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.9లను నామమాత్రపు అద్దె చెల్లించు పద్ధతిపై షాపులు కేటాయింపు చేయవలసినదిగా కోరినారు.

అందుపై సాయిబాబా టెంపుల్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్ నందలి 139.10 చ.అడుగుల (10.7' X 13') విస్తీర్ణముతో షాపు నెం.14 మరియు బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి 183.75 చ.అడుగుల (10.5' X 17.5') విస్తీర్ణముతో షాపు నెం.9 షాపులు ఖాళీగా ఉన్నవి.

ప్రభుత్వము వారు G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతములో చ.అ. నకు రూ.15/-లు చెల్లించవలసినదిగాను మరియు ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసినారు.

సదరు కాంప్లెక్స్, షాపు నంబర్లు, విస్తీర్ణము, నెలసరి అద్దె వివరములు ఈ దిగువ చూపడమైనది.

| వ. నెం. | కాంప్లెక్స్ యొక్క పేరు | షాపు నెం. | విస్తీర్ణము ච.అ. లలో | చ.అడుగుకు రేటు రూ.లలో | నెలసరి అద్దె రూ.లలో |
|---|---|---|---|---|---|
| 1. | సాయిబాబా టెంపుల్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్ | 14 | 139.10 (10.7' X 13') | 15/- | 2,087/- |
| 2. | బ్రహ్మానంద రెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ | 9 | 183.75 (10.5' X 17.5') | 15/- | 2,757/- |

కావున, పై పట్టికలో చూపబడిన కాంప్లెక్స్ ల లోని షాపులను నామమాత్రపు అద్దెపై అనగా చ.అడుగుకు రూ.15/-లు చెల్లింపు పద్ధతిపై ది వైస్-ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ (FAC) ఆప్కో వారికి సెప్టెంబర్-2023 నుండి లీజు కేటాయించుటకు మరియు ప్రతి రెండు సంవత్సరముల తదుపరి కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో పై పేర్కొనబడిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము అద్దె వసూలు చేయు విషయమై స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N5-114421/2023 – E.No.42822)

25/112- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-08-2023 నుండి ది.31-08-2023వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘు ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘు సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**ది.21-09-2023వ తేదీ గురువారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

26/113- విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగము నందు T.V.రాఘువయ్య పార్క్ మరియు Dr.B.R.అంబేద్కర్ పార్క్ ప్రజలకు అనుమతించవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ విభాగము ప్రతిపాదన కోరియున్నారు.

ఈ క్రింది విధంగా వచ్చిన వారు పాటించవలసిన నియమ నిబంధనలు:

I. Ongoing ticket Rates in T.V.Raghavaiah Park :

| Sl.No. | For Adults (Rs.) | For Children's (Rs.) | For Camera (Rs.) | For Video (Rs.) |
|---|---|---|---|---|
| 1 | 10/- | 5/- | 20/- | 100/- |

II. New Combined ticket Rates Proposed for T.V.Raghavaiah Park and Dr.B.R.Ambedkar Park :

a) Ticket Rates for Visitors

- Adults — Rs.20/- (Above 6 Years onwards)
- Children's — Rs.10/- (1 to 6 Years)

b) Vehicle Parking

- 4 Wheeler — Rs.50/-
- 2 Wheeler — Rs.20/-

c) Camera & Video

- Camera — Rs.20/-
- Video — Rs.100/-

d) TV Serials Shooting

- TV Serials Shooting (Short Films) — Rs.5,000/- Per Day
- Video Shooting for Birthdays / Marriage Days (Handy cams) — Rs.1,000/- Per Day

e) Cinema Shootings

- Cinema Shootings — Rs.10,000/- Per Hour

f) School Children

- Private School Children (Advance Permission Letter from the Head Master to be Submitted) — Normal Rate - Rs.10/- Per Head "50% Concession" Rate - Rs.5/- Per Head

| | |
|---|---|
| ➢ Govt. School Children (Advance Permission Letter to be Submitted by the Head Master) | Normal Rate - Rs.10/- Per Head "75% Concession" Rate - Rs.2.50/- Per Head |

g) Walkers & Yoga People — Membership per Month

| | |
|---|---|
| ➢ Adult Visitors (5:30 to 8:30 AM) | Rs.300/- |
| ➢ Children Visitors (5:30 to 8:30 AM) | "No Charge" |
| ➢ Parking 4 Wheelers (5:30 to 8:30 AM) | Rs.1,000/- |
| ➢ Parking 2 Wheelers (5:30 to 8:30 AM) | Rs.500/- |

కావున పైన తెలిపిన కార్యక్రమాలను జరుపుటకు సాధారణ టికెట్ తీసుకొని పైన తెలిపిన రుసుమును చెల్లించి సంధర్శకులు T.V.రాఘవయ్య పార్క్ మరియు Dr.B.R.అంబేద్కర్ పార్క్ లో కార్యక్రమాలను జరుపుటకు కొన్ని నియమ నిబంధనలను తయారు చేసి ఈ క్రింది విధముగా అనుమతి కొరకు సమర్పించడమైనది.

సంధర్శకులు పాటించవలసిన నియమ నిబంధనలు:

- T.V.రాఘవయ్య పార్క్ మరియు Dr.B.R.అంబేద్కర్ పార్క్ లోనికి వాకింగ్ మరియు యోగా చేయుటకు అనుమతించు సమయములు. (ఉదయం 5.30 గంటల నుండి 8.30 గంటల వరకు, 8.30 గంటల తర్వాత అనుమతించబడరు).
- వ్యర్ధపదార్ధములు తప్పనిసరిగా డస్ట్ బిన్స్ లో వేయ్యవలెను ; క్రింద పడవేయరాదు.
- పార్కులోని మరుగుదొడ్లను ఉపయోగించుకొనవలెను. గ్రీనరీ మరియు ఇతర ప్రదేశాలలో మల మూత్ర విసర్జనలు చేయరాదు.
- పార్కులోని సెక్యూరిటీ గార్డ్స్ చెప్పిన విధంగా సహకరించవలెను. అతనితో అమర్యాదగా ప్రవర్తించరాదు.
- వాహనములను పార్కింగ్ ప్రదేశములోనే నిలుపవలెను. ఈ విషయములో పార్క్ సిబ్బందితో సహకరించవలెను.
- పార్కులోని గ్రీనరీ మరియు సివిల్ వర్క్స్ కు సంబంధించినవి పాడుచెయ్యరాదు. అలాగు చేసిన యెడల తగు చర్యలు తీసుకొనబడును మరియు వారి వద్ద నుండి రుసుము వసూలు చేయబడును.
- వాకింగ్ మరియు యోగా చేయుటకు వచ్చిన వ్యక్తులకు ఏదైనా ఇబ్బందులు గాని అభ్యంతరాలు గాని ఉన్నచో సంప్రదించవలసిన ఫోన్ నెం. Asst. Director of Horticulture – 9866514154, Park Supervisor – 7981300929.

కావున T.V.రాఘవయ్య పార్క్ మరియు Dr.B.R.అంబేద్కర్ పార్క్ లో ఆసక్తి కల సందర్శకులు పైన తెలిపిన ప్రత్యేకమైన కార్యక్రమాలను జరుపుకొనుటకు రేట్లు మరియు నియమ నిబంధనలను తయారు చేసి స్థాయి సంఘం వారి ఆమోదం కొరకు ప్రతిపాదనలు సమర్పించడమైనది.

(Rc.H1-116979/2023)

27/114- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 59వ డివిజన్ నందలి అజిత్ సింగ్ నగర్ లోని కోలభూషణం రోడ్డు పాడైనందున, సదరు ఈ రోడ్డు నందు నివసించు ప్రజలు బాగా ఇబ్బందులకు గురి అగుచున్నారు మరియు సదరు రోడ్డు నందు గల రోడ్డు మార్జినులు ఆక్రమణకు గురి అగుచున్నందున, అచ్చట ప్రజల అభ్యర్ధనపై గౌII శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు & వైస్ చైర్మన్, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు మరియు శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ డివిజన్ కార్పోరేటర్ సదరు రోడ్డును ఆక్రమణకు గురి కాకుండా వెడల్పు చేసి అభివృద్ధి పరచవలసినదిగా కోరియున్నారు. కావున ఈ రోడ్డును వెడల్పు చేసి ఇరువైపులా బి.టి సర్ఫేసు, పేవర్ బ్లాక్స్ తో అభివృద్ధి చేయుటకు రూ.49.70 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Improvement of BT Road with hot mix process and paver blocks shoulders to Kolabhushanam road in Ajith Singhnagar, 59th Division. | 49.70 |

కావున, పైన తెలిపిన పనికి అగు వ్యయమును వి.యం.సి సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు చేయుటకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది. (Rc.No.E11-116857/23)

28/115- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సర్కిల్ – 2, అజిత్ సింగ్ నగర్, విజయవాడలో గల శ్రీ రామకృష్ణ సమితి వారిచే నిర్వహించుచున్న వివేకానంద సెంటినరీ హైస్కూల్ గత 1980 సం., నుండి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే గుర్తింపు పొంది 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యా సేవలు అందించుచున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానం నెం.671, తేది.31-03-1983ను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ శ్రీ రామకృష్ణ సమితి వారికి వివేకానంద సెంటినరీ హైస్కూల్ నిర్వహించుటకు గాను 22,348 గజములు గల స్థలమును 25 సంవత్సరములకు లీజు పై సంవత్సరమునకు రూ.400/-లు చెల్లించు పద్ధతి పై కేటాయించడం జరిగినది.

సదరు వివేకానంద సెంటినరీ హైస్కూల్ వారు తాత్కాలిక తరగతి గదులు నిర్మాణంపై రెవెన్యూ సెక్షన్, సర్కిల్ – 2 కార్యాలయం వారు ఆస్థిపన్ను అస్సెస్మెంట్ నెం.141606 నకు ఒక అర్ధ సంవత్సరమునకు రూ.15,396/-లు విధించడమైనది. గౌరవనీయులైన కోర్టు వారు CMA No.21106, Dt.23-07-2007 - 202 (1) (b) (bb) HMC Act. 1955 ను అనుసరించి ఉచిత విద్యా సేవలు అందించుచున్న విద్యా సంస్థ వారికి కేటాయించబడిన పద్ధతి పై సాధారణ ఆస్థిపన్ను మినహాయింపు ఇచ్చుచూ రూ.9,994/-లు ఒక అర్ధ సంవత్సరమునకు 01-04-2001 నుండి విధించడమైనది మరియు 01-04-2011 నుండి అర్ధ సంవత్సరమునకు ఆస్థిపన్ను రూ.20,598/- లు మినహాయింపు అమలు చేస్తూ పన్ను విధించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానం నెం.296, తేది.27-11-1996 ద్వారా 3689 (22348-3689 = 18659) చదరపు గజాలు APSEB సబ్ స్టేషన్ నిర్మాణం నిమిత్తం కేటాయించడం జరిగినది.

కౌన్సిల్ వారి తీర్మానం నెం.312, తేది.30-08-1995 ను అనుసరించి శ్రీ రామకృష్ణ సమితి వారికి లీజు ద్వారా కేటాయించిన స్థలములో (18659 – 12283 = 6376) నుండి 12283 చదరపు గజాలు మున్సిపల్ స్టేడియం (బసవ పున్నయ్య స్టేడియం) నిర్మాణం కొరకు నగర పాలక సంస్థ వారు స్వాధీనం చేసుకొనడం జరిగినది.

స్థాయి సంఘము వారి తీర్మానం నెం.237, తేది.15-10-2008 ను అనుసరించి 6,376 చదరపు గజములకు లీజు పద్ధతిపై సంవత్సరమునకు రూ.4000/-లు చొప్పున మరియు ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% లీజు పెంపుదల చేస్తూ ఎస్టేట్ సెక్షన్, నగరపాలక సంస్థ ద్వారా లీజు ఎగ్రిమెంట్ డాక్యుమెంట్ నెం.2911/2010, తేది.10-06-2010 నుండి లీజు కొనసాగించబడుచున్నది.

వివేకానంద సెంటినరీ హైస్కూల్ వారు తాత్కాలికంగా నిర్మించిన తరగతి గదులను తొలగించి ఇంజనీరింగ్ సెక్షన్, విజయవాడ నగరపాలక సంస్థ నిధుల ద్వారా 6,376 చదరపు గజముల లోని కొంత స్థలములో తరగతి గదులు నిర్మాణం చేయడం జరిగినది మరియు శ్రీ రామకృష్ణ సమితి సంస్థ వారి నిధుల చేత 2 అంతస్తుల తరగతుల భవనమును ఏ విధమైన బిల్డింగ్ ప్లాన్ అనుమతి లేకుండా నిర్మాణం చేసి యున్నారు. సదరు భవనమునకు ప్రస్తుతం ఆస్థిపన్ను అర్ధ సంవత్సరమునకు అక్రమ నిర్మాణ పేనాలిటీ తో కలిపి రూ.1,15,558/-లు సదరు విద్యా సంస్థ వారు 31-03-2023 వరకు మొత్తం బకాయిలు నగరపాలక సంస్థకు చెల్లించుచూ ఆస్థిపన్ను మినహాయింపు కోరియున్నారు.

కావున ప్రస్తుతం అమలులో వున్న G.O.M.s.No.198, Dt.24-11-2020ను అనుసరించి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యా సేవలు అందిస్తున్న విద్యా సంస్థ వారికి సాధారణ ఆస్థిపన్ను మినహాయింపు ఇచ్చుటకు గాను అనుమతి ఇచ్చి యున్నారు.

కావున శ్రీ రామకృష్ణ సమితి వారిచే నిర్వహించబడుచున్న వివేకానంద సెంటినరీ తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, అజిత్ సింగ్ నగర్, అస్సెస్మెంట్ నెంబర్ 1073061707 నకు 31-3-2018 వరకు ఇచ్చిన సాధారణ ఆస్థిపన్ను మినహాయింపు 01-04-2023 నుండి కొనసాగించుటకు గాను స్థాయి సంఘము వారిని అనుమతి కోరుతూ సదరు విషయం ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A5-140066/2018)

29/116- విజయవాడ నగరపాలక సంస్థ నందు రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్ణయించినారు. అందులో భాగముగా ఫేజ్-2 రిటైనింగ్ వాల్ దగ్గర బ్యూటిఫికేషన్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No.45, తేది.25-01-2023 of MA&UD(బడ్జెట్) డిపార్ట్మెంట్ ద్వారా 9 పనులకు గాను రూ.1238.30 లక్షలతో పరిపాలనా అనుమతులు మంజూరు చేయుట జరిగినది.

అందులో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, పార్కింగ్ ఏరియా, ఎంట్రీ ప్లాజా, ప్లే అండ్ జిమ్ ఎక్విప్మెంట్స్, డ్రిప్ ఇరిగేషన్ మొదలైన పనులు అభివృద్ధి చేయుటకు రూ.778.30 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించినారు మరియు రూ.460.00 లక్షలను గ్రీనరీ ఏర్పాటు పనుల కొరకు APGBC వారికి కేటాయించినారు.

పైన తెలిపిన పనులలో రక్షణ కొరకు కాస్ట్ ఐరన్ తో రైలింగ్ ఏర్పాటు చేయుటకు ఈ క్రింది విధముగా అంచనాలు చేయటం జరిగినది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing ornamental CI Railing at Krishna River front from Varadhi Junction to Ramalingeswar Nagar D.P Station (Reach-1). | 49.80 |

పైన తెలిపిన పని చేయుటకు అగు అంచనాల మొత్తము రూ.49.80 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలన ఆమోదము కొరకు గౌరవ స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PD3(Parks)-116931/2023)

30/117- విజయవాడ నగరపాలక సంస్థ నందు రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్ణయించినారు. అందులో భాగముగా ఫేజ్-2 రిటైనింగ్ వాల్ దగ్గర బ్యూటిఫికేషన్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No.45, తేది.25-01-2023 of MA&UD(బడ్జెట్) డిపార్ట్మెంట్ ద్వారా 9 పనులకు గాను రూ.1238.30 లక్షలతో పరిపాలనా అనుమతులు మంజూరు చేయుట జరిగినది.

అందులో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, పార్కింగ్ ఏరియా, ఎంట్రీ ప్లాజా, ప్లే అండ్ జిమ్ ఎక్విప్మెంట్స్, డ్రిప్ ఇరిగేషన్ మొదలైన పనులు అభివృద్ధి చేయుటకు రూ.778.30 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించినారు మరియు రూ.460.00 లక్షలను గ్రీనరీ ఏర్పాటు పనుల కొరకు APGBC వారికి కేటాయించినారు.

పైన తెలిపిన పనులలో రక్షణ కొరకు కాస్ట్ ఐరన్ తో రైలింగ్ ఏర్పాటు చేయుటకు ఈ క్రింది విధముగా అంచనాలు చేయటం జరిగినది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing ornamental CI Railing at Krishna River front from Varadhi Junction to Ramalingeswar Nagar D.P Station (Reach-2). | 49.00 |

పైన తెలిపిన పని చేయుటకు అగు అంచనాల మొత్తము రూ.49.00 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలన ఆమోదము కొరకు గౌరవ స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PD3(Parks)-116932/2023)

31/118- విజయవాడ నగరపాలక సంస్థ నందు రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్ణయించినారు. అందులో భాగముగా ఫేజ్-2 రిటైనింగ్ వాల్ దగ్గర బ్యూటిఫికేషన్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No.45, తేది.25-01-2023 of MA&UD(బడ్జెట్) డిపార్ట్మెంట్ ద్వారా 9 పనులకు గాను రూ.1238.30 లక్షలతో పరిపాలనా అనుమతులు మంజూరు చేయుట జరిగినది.

అందులో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, పార్కింగ్ ఏరియా, ఎంట్రీ ప్లాజా, ప్లే అండ్ జిమ్ ఎక్విప్మెంట్స్, డ్రిప్ ఇరిగేషన్ మొదలైన పనులు అభివృద్ధి

చేయుటకు రూ.778.30 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించినారు మరియు రూ.460.00 లక్షలను గ్రీనరీ ఏర్పాటు పనుల కొరకు APGBC వారికి కేటాయించినారు.

పైన తెలిపిన పనులలో రక్షణ కొరకు కాస్ట్ ఐరన్ తో రైలింగ్ ఏర్పాటు చేయుటకు ఈ క్రింది విధముగా అంచనాలు చేయటం జరిగినది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing ornamental CI Railing at Krishna River front from Varadhi Junction to Ramalingeswar Nagar D.P Station (Reach-3). | 46.90 |

పైన తెలిపిన పని చేయుటకు అగు అంచనాల మొత్తము రూ.46.90 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలన ఆమోదము కొరకు గౌరవ స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PD3(Parks)-116933/2023)

32/119- విజయవాడ నగరపాలక సంస్థ నందు రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్ణయించినారు. అందులో భాగముగా ఫేజ్-2 రిటైనింగ్ వాల్ దగ్గర బ్యూటిఫికేషన్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No.45, తేది.25-01-2023 of MA&UD(బడ్జెట్) డిపార్ట్మెంట్ ద్వారా 9 పనులకు గాను రూ.1238.30 లక్షలతో పరిపాలనా అనుమతులు మంజూరు చేయుట జరిగినది.

అందులో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, పార్కింగ్ ఏరియా, ఎంట్రీ ప్లాజా, ప్లే అండ్ జిమ్ ఎక్విప్మెంట్స్, డ్రిప్ ఇరిగేషన్ మొదలైన పనులు అభివృద్ధి చేయుటకు రూ.778.30 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించినారు మరియు రూ.460.00 లక్షలను గ్రీనరీ ఏర్పాటు పనుల కొరకు APGBC వారికి కేటాయించినారు.

పైన తెలిపిన పనులలో రక్షణ కొరకు కాస్ట్ ఐరన్ తో రైలింగ్ ఏర్పాటు చేయుటకు ఈ క్రింది విధముగా అంచనాలు చేయటం జరిగినది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing ornamental CI Railing at Krishna River front from Varadhi Junction to Ramalingeswar Nagar D.P Station (Reach-4). | 49.30 |

పైన తెలిపిన పని చేయుటకు అగు అంచనాల మొత్తము రూ.49.30 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలన ఆమోదము కొరకు గౌరవ స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PD3(Parks)-116935/2023)

33/120- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రామలింగేశ్వర నగర్ కట్ట మెయిన్ రోడ్డు లోని యు.జి.డి ట్రంక్ మెయిన్ పలు చోట్ల పలు ధపాలుగా పగిలిపోవడం తదుపరి ట్రంక్ మెయిన్ రిపేర్ చేసిన ప్రదేశముల నందు BT ప్యాచ్ వర్క్ చేసినందు వలన ప్రస్తుతం ఉన్న

రోడ్డు అసమానంగా ఉండుట వలన టు వీలర్, ఫోర్ వీలర్ మరియు పెద్ద వాహనములు అయిన లారీలు, బస్సులు వాహనముల వలన ప్రమాదములు మరియు ట్రాఫిక్ అంతరాయము జరుగుచునందున స్థానిక డివిజన్ కార్పోరేటర్ మరియు డిప్యూటీ మేయర్ గారు వారి లేఖలో రామలింగేశ్వర నగర్ కట్ట రోడ్డు వేయవలసినదిగా గౌరవ మేయర్ గారిని అభ్యర్థించినారు.

సదరు గౌరవ మేయర్ గారి ఆదేశముల ప్రకారము రామలింగేశ్వర నగర్ కట్ట మెయిన్ రోడ్డు స్క్యూ బ్రిడ్జి జంక్షన్ నుండి గుల్జార్ బ్రిడ్జి వరకు హాట్ మిక్స్ ప్రాసెస్‌తో బి.టి రోడ్డును వేయుటకు దిగువన తెలిపిన పనికి అంచనాలు తయారు చేయటమైనది.

| S.No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing BT Hot mix process Ramalingeswara Nagar Katta from Skew Bridge junction to Guljar Bridge in 15th division. | 49.85 |
| Total | | 49.85 |

పై తెల్పిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకు అగు వ్యయము రూ.49.85 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-116924/2023).

34/121- విజయవాడ నగర పాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు గత 5 సంవత్సరముల నుండి పనిచేయుచున్న ఇద్దరు (2) టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్లను స్థాయి సంఘము వారు S.C No. S.C/2021-2022/132, తేది.24-09-2022న ఒక్కొక్కరికి నెలకు రూ.22,920/- చొప్పున ది.01-10-2022 నుండి ది.30-09-2023 వరకు కొనసాగించుటకు ఆమోదము తెలిపినారు.

విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు ప్రస్తుతము 5 సంవత్సరముల నుండి పనిచేయుచున్న ఇద్దరు(2) అనగా 1) బి.రాజ్యలక్ష్మి 2) సి.హెచ్.అహాజ్య సింగ్ టెక్నికల్ వర్క్ఇన్స్పెక్టర్ల సేవలు అవసరత దృష్ట్యా 01-10-2023 నుండి 30-09-2024 వరకు వీరిని కొనసాగించుటకు పూర్వము స్టాండింగ్ కమిటీ వారు ఆమోదించిన రేటు నెలకు కాంట్రాక్టు పద్దతిలో ఒక్కొక్కరికి రూ.22,920/- చొప్పున ఇ.పి.యఫ్ @13% కలిపి రూ.6,22,000/- అంచనాలను తయారు చేసి, ఈ మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఇచ్చుటకు వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించటమైనది.

(ఆర్.సి/సి.ఇ/ఇ ఇ–III/106605/2015)

35/122- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రామలింగేశ్వర నగర్ కట్ట మెయిన్ రోడ్డు లోని యు.జి.డి ట్రంక్ మెయిన్ పలు చోట్ల పలు ధపాలుగా పగిలిపోవడం తదుపరి ట్రంక్ మెయిన్ రిపేర్ చేసిన ప్రదేశముల నందు BT ప్యాచ్ వర్క్ చేసినందు వలన ప్రస్తుతం ఉన్న రోడ్డు అసమానంగా ఉండుట వలన టు వీలర్, ఫోర్ వీలర్ మరియు పెద్ద వాహనములు అయిన లారీలు, బస్సులు వాహనముల వలన ప్రమాదములు మరియు ట్రాఫిక్ అంతరాయము

జరుగుచునందున స్థానిక డివిజన్ కార్పొరేటర్ మరియు డిప్యూటీ మేయర్ గారు వారి లేఖలో రామలింగేశ్వర నగర్ కట్ట రోడ్డు వేయవలసినదిగా గౌరవ మేయర్ గారిని అభ్యర్థించినారు.

సదరు గౌరవ మేయర్ గారి ఆదేశముల ప్రకారము రామలింగేశ్వర నగర్ కట్ట మెయిన్ రోడ్డు రజిత్ భార్గవ రోడ్డు నుండి VMC లిమిట్స్ వరకు హాట్ మిక్స్ ప్రాసెస్‌తో బి.టి రోడ్డును వేయుటకు దిగువన తెలిపిన పనికి అంచనాలు తయారు చేయటమైనది.

| S.No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing BT Hot mix process Ramalingeswara Nagar Katta from Rajith Barghava road to VMC Limits in 15th division. | 40.40 |
| Total | | 40.40 |

పై తెల్పిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకు అగు వ్యయము రూ.40.40 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc. EE-III - 116925/2023)

36/123- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్ -3 పరిధి లో వున్న 3వ డివిజన్ లో విజయలక్ష్మి కాలనీలో అంతర్గ రోడ్లు 1&2 పూర్తిగా పాడైపోవుట వలన వర్షాకాలములో నీరు నిల్వ వుండి ఆ రోడ్ల లో నివసించే ప్రజలకు అసౌకర్యముగా వున్నది.

ఇందు నిమిత్తం 3వ డివిజను కో-ఆప్షన్ మెంబర్ గారు విజయలక్ష్మి కాలనీలో అంతర్గ రోడ్లు 1&2 వీధులకు సి.సి రోడ్లు వేయవలసిందిగా కమీషనరు గారిని మేయరు గారిని కోరియున్నారు.

కావున ప్రజల అవశ్యకత దృష్ట్యా మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన రోడ్లను పరిశీలించి సి.సి రోడ్లు వేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of Work | Est. Amt. Rupees |
|---|---|---|
| 1 | Providing CC Road to Internal Roads No. 1&2 from Mahanadu Road in Vijaya Lakshmi Colony in 3rd Division. | 36,44,000.00 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.36,44,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.

(Rc.EE3-114836 /2023)

37/124- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము "దసరా పండుగ" ను రాష్ట్ర పండుగగా డిక్లేర్ చేయడం జరిగినది. ప్రతి సంవత్సరము దసరా ఉత్సవమును 9 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండపై జరుపబడును. అమ్మ వారి దర్శనము కొరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేయుదురు.

విజయవాడ నగరపాలక సంస్థ దసరా ఉత్సవములలో భాగముగా ఘాటుల వద్ద, ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ, ఒన్ టౌన్ ఏరియాలో మరియు ముఖ్యమైన కూడళ్ళలో కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను కాంట్రాక్టరు గారి ద్వారా నియమించబడి పారిశుద్ధ్య పనులు 24 గంటలు మూడు షిఫ్టులలో నిర్వహించడం జరుగును. దసరా శరన్నావరాత్రులకు ఒక రోజు ముందుగా మరియు దసరా పండుగ తరువాత 2 రోజులు మొత్తము 12 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

దసరా ఉత్సవములు ది.14-10-2023 నుండి 25-10-2023 వరకు 12 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండపై విశేషముగా నిర్వహించబడును. సదరు మొత్తము 12 రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు 3 షిఫ్టులలో నిర్వహించుటకు గాను అదనముగా 500 మంది కాంట్రాక్టు వర్కర్లు అవసరమగును. సదరు వర్కరునకు రోజుకు రూ.500/- చొప్పున చెల్లించబడును. 500 మంది వర్కర్లుకు అగు వ్యయం Rs.31,50,000/- (500 Nos. of workers x 12 Days x Rs.500/- per day = Rs.30,00,000/- + 5% other charges = Rs.1,50,000/- = Grand Total Rs.31,50,000/-). సదరు వర్కర్లను ఈ ప్రొక్యూర్మెంటు ద్వారా షార్టు టెండర్లు పిలిచి నియమించుకొనుటకుగాను మరియు అందులకు అగు వ్యయం సుమారు రూ.31,50,000/- (అక్షరాల ముప్పై ఒక లక్ష యాభై వేల రూపాయలు) మాత్రమే మంజూరు చేయవలసినదిగాను సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది.

(ఆర్.సి.F1-116329/2023)

38/125- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము "దసరా పండుగ" ను రాష్ట్ర పండుగగా డిక్లేర్ చేయడం జరిగినది. ప్రతి సంవత్సరము దసరా ఉత్సవమును 9 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండ పై జరుపబడును. అమ్మ వారి దర్శనము కొరకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేయుదురు.

విజయవాడ నగరపాలక సంస్థ దసరా ఉత్సవములలో భాగముగా ఘాటుల వద్ద, ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ, ఒన్ టౌన్ ఏరియాలో మరియు ముఖ్యమైన కూడళ్ళలో కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను కాంట్రాక్టరు గారి ద్వారా నియమించబడి పారిశుద్ధ్య పనులు 24 గంటలు మూడు షిఫ్టులలో నిర్వహించడం జరుగును. దసరా శరన్నావరాత్రులకు ఒక రోజు ముందుగా మరియు దసరా పండుగ తరువాత 2 రోజులు మొత్తము 12 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

దసరా ఉత్సవములు ది.14-10-2023 నుండి 25-10-2023 వరకు 12 రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండపై విశేషముగా నిర్వహించబడును. సదరు మొత్తము 12 రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు 3 షిఫ్టులలో నిర్వహించుటకు గాను అదనముగా 500 మంది కాంట్రాక్టు వర్కర్లు అవసరమగును. సదరు వర్కరునకు రోజుకు రూ.500/- చొప్పున చెల్లించబడును. 500 మంది వర్కర్లుకు అగు వ్యయం Rs.31,50,000/- (500 Nos. of workers x 12 Days x Rs.500/- per day = Rs.30,00,000/- + 5% other charges = Rs.1,50,000/- = Grand Total Rs.31,50,000/-). సదరు వర్కర్లను ఈ ప్రొక్యూర్మెంటు ద్వారా షార్టు టెండర్లు

పిలిచి నియమించుకొనుటకుగాను మరియు అందులకు అగు వ్యయం సుమారు రూ.31,50,000/- (అక్షరాల ముప్పై ఒక లక్ష యాభై వేల రూపాయలు) మాత్రమే మంజూరు చేయవలసినదిగాను సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది.
(ఆర్.సి.F1-115714/2023)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 21-09-2023**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.21-09-2023 గురువారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

## ది.21-09-2023న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపుతీర్మానములు

| | |
|---|---|
| 1/88 | ధృవీకరించడమైనది. |
| 2/89 | ఆమోదించడమైనది. |
| 3/90 | ఆమోదించడమైనది. |
| 4/91 | ఆమోదించడమైనది. |
| 5/92 | ఆమోదించడమైనది. |
| 6/93 | ఆమోదించడమైనది. |
| 7/94 | వాయిదా వేయడమైనది. |
| 8/95 | ఆమోదించడమైనది. |
| 9/96 | ఆమోదించడమైనది. |
| 10/97 | ఆమోదించడమైనది. |
| 11/98 | ఆమోదించడమైనది. |
| 12/99 | ర్యాటిఫై చేయడమైనది. |
| 13/100 | ఆమోదించడమైనది. |
| 14/101 | ర్యాటిఫై చేయడమైనది. |
| 15/102 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 16/103 | ర్యాటిఫై చేయడమైనది. |
| 17/104 | ఆమోదించడమైనది. |
| 18/105 | ఆమోదించడమైనది. |
| 19/106 | ఆమోదించడమైనది. |
| 20/107 | ఆమోదించడమైనది. |
| 21/108 | ఆమోదించడమైనది. |
| 22/109 | ఆమోదించడమైనది. |
| 23/110 | ఆమోదించడమైనది. |
| 24/111 | ఆమోదించడమైనది. |
| 25/112 | రికార్డు చేయడమైనది. |
| | **అదనపు అంశములు:** |
| 26/113 | ఆమోదించడమైనది. |
| 27/114 | ఆమోదించడమైనది. |
| 28/115 | ఆమోదించడమైనది. |
| 29/116 | ఆమోదించడమైనది. |
| 30/117 | ఆమోదించడమైనది. |
| 31/118 | ఆమోదించడమైనది. |
| 32/119 | ఆమోదించడమైనది. |
| 33/120 | ఆమోదించడమైనది. |
| 34/121 | ఆమోదించడమైనది. |
| 35/122 | ఆమోదించడమైనది. |
| 36/123 | ఆమోదించడమైనది. |
| 37/124 | ఆమోదించడమైనది. |
| 38/125 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘు ఛైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 25/112 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి దీ.1.08.2023 నుండి 31.08.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. సెం. | వివరములు | 1.8.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.8.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 38,55,83,075 | 5,69,74,232 | 44,25,57,307 | 23,33,96,551 | 20,91,60,756 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,82,55,862 | 1,16,24,181 | 5,98,80,043 | 71,80,865 | 5,26,99,178 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 22,85,01,384 | 6,78,57,348 | 29,63,58,732 | 7,79,23,830 | 21,84,34,902 |
| 3 | అమృత్ పథకము | 0 | | 0 | | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 8,44,55,330 | | 8,44,55,330 | | 8,44,55,330 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 199,81,28,503 | 0 | 199,81,28,503 | 1,79,25,584 | 198,02,02,919 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,45,703 | 0 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,48,274 | 0 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 2,14,367 | 0 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 6,81,020 | 0 | 6,81,020 | 4,40,000 | 2,41,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 10,63,44,665 | 0 | 10,63,44,665 | | 10,63,44,665 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 45,93,370 | 0 | 45,93,370 | 0 | 45,93,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.08.2023 నుండి 31.08.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. సం. | వివరములు | 1.8.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.8.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 0 | 0 | 0 | 0 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 0 | 0 | 0 | | 0 |
| 31 | కాపు కార్పోరేషన్ నిధులు | | 1,00,00,000 | 1,00,00,000 | 37,49,929 | 62,50,071 |

| 1.08.2023 నుండి 31.08.2023 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| **ప.సెం.** | **జమలు** | **మొత్తం (రూ.)** |
| 1 | పన్నులు | 6,49,58,579 |
| 2 | ఇతర పన్నులు | 4,11,54,469 |
| 3 | వృత్తి పన్ను | 1,87,18,532 |
| | **మొత్తం** | **12,48,31,580** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 13,14,67,115 |
| 2 | జీత భత్యములు | 48,96,085 |
| 3 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 34,35,673 |
| 4 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 24,32,913 |
| 5 | ఇ.ఎస్.ఐ & ఇ పి ఎఫ్ చెల్లింపులు | 5,74,956 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 1,21,22,325 |
| 7 | వాహనముల అద్దె చెల్లింపులు | 13,80,167 |
| 8 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 67,27,573 |
| 9 | అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 9,870 |
| 10 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 17,94,365 |
| 11 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,22,622 |
| 12 | పి. ఆర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 1,10,863 |
| 13 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 46,13,979 |
| 14 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 20,176 |
| 15 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 5,56,601 |
| 16 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 1,53,469 |
| 17 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,83,670 |
| 18 | రెవెన్యూ సెక్షన్ "సీ" బిల్లులు | 3,00,000 |
| 19 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 7,65,661 |
| 20 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 1,98,720 |
| 21 | టెలిఫోన్ బిల్లులు | 2,62,874 |
| 22 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,76,68,435 |
| 23 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 14,84,790 |
| 24 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 8,62,499 |
| 25 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 12,00,000 |
| 26 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 15,20,964 |
| 27 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు | 2,97,681 |
| 28 | గౌరవ వేతనము | 4,35,200 |
| 29 | హడ్కో లోన్ చెల్లింపులు | 3,21,62,305 |
| 30 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 55,35,000 |
| | **మొత్తం** | **23,33,96,551** |

④

**విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ఆగస్ట్ 2023 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు**

| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
|---|---|---|
| 1 | ఏ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 7,79,23,830 |
| | **మొత్తము** | **7,79,23,830** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

19/9/23
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

19/09/23
H3

Supt i/c
19/09/23